
www.prajasakti.com
ప్రజాశక్తి
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం 31 డిసెంబర్ 2023





కొనసాగుతున్న 'ఎస్‌ఎస్‌ఎ' ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యాయమైన కోర్కెలు, రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి 11వ రోజు చేరుకుంది. కలెక్టరేట్ ఎదుట ఈ ఉద్యోగులు వినూత్నమైన రీతిలో పురుష ఉద్యోగులు పొర్లుదండాలు చేస్తూ మహిళా ఉద్యోగులు మోకాళ్ళ మీద నిలబడిని ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే వరకు ఎంతకాలమైనా నిరవధిక సమ్మెను కొనసాగి స్తామని నాయకులు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ నుంచి ప్రదర్శ నగా వి.ఆర్.సి సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని ఆయనకు పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు , జెపిసి నాయకులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

'ఆరోగ్యశ్రీ' అంతా బూటకమేనా..!

- ◆భర్త ప్రాణం కోసం నిరుపేద దీనస్థితి
- ◆బిల్లు చెల్లిస్తేనే వైద్యం 'మెడికోవర్' మెలిక
- ◆ఆరోగ్యశ్రీ పేర ప్రభుత్వం, ఆస్పత్రులు నాటకం
- ◆జిల్లాలో 7.57 లక్షల కార్డులు పంపిణీ

"ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డు మీ కుటుంబానికి ఉపయోగ పడుతోంది.. వెయ్యి రూపాయల బిల్లు దాటితే ఆరోగ్య శ్రీ వర్తిస్తుంది..విస్తృతరకు కుటుంబానికి ఏడాదికి రూ.10 లక్షలుండే, ఇప్పుడు ఏకంగా రూ.25 లక్షల ఆరోగ్య రక్ష.. పేదవారు కార్పొరేట్ వైద్యశాలలో వైద్యసేవలు తీసుకోవచ్చు..ఇది పేదల ప్రభుత్వం. అంటూ ప్రభుత్వం చెబుతోన్న మాటలన్నీ నీటి మూటలే.. కేవలం ఆర్భాటం తప్ప ఆచరణ కనిపించడం లేదు.. 10 రోజుల క్రితం రోజు వారీ కూలికి రోడ్డు ప్రమాదం జరిగింది. అక్కడా ఇక్కడా తిరిగి ఆరోగ్య శ్రీతో మెడికోవర్ ఆస్పత్రిలో చేరారు. ఇప్పుడు రూ.2 లక్షలు బిల్లు చెల్లిస్తే మరో ఆపరేషన్ చేస్తాం. ఎంత అత్యవసరంలో తెలియ అంటూ మెలిక పెట్టింది. తన భర్తను కాపాడుకోడానికి నిరుపేద అభాగ్యురాలు కాళ్ల మీద పడుతున్నా కనికరించడం లేదు. జగనన్న ఆరోగ్య శ్రీ కార్డు ఏం చేసుకోవాలి, ఎందుకో తెలియక, చేతిలో డబ్బులు లేక. భర్తను బతికించుకునే దారిలేక బోరు మంటుంది.. జగనన్న కార్డు ఎందుకో వైసిపి పాలకులు, అధికారులు తెలపాల్సి ఉంది..!


- కావలిలో తన భర్త ఆరోగ్య పరిస్థితి గురించి అందరికీ చెప్పుకుంటూ ఆవేదన చెందుతున్న కీర్తి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వేళ ఆరోగ్య శ్రీ పేర ఆర్భాటం చేస్తుంది. ఎప్పటి నుంచో అమల్లోని ఆరోగ్య శ్రీ పథకానికి మెరుగులు దిద్ది ఈనెల 18 జిల్లా వ్యాప్తితంగా ఆరోగ్య శ్రీ నూతన స్మార్ట్ కార్డులను అధికారులు, వైసిపి నేతలు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేస్తున్నారు. రూ.5 లక్షల వరకు ఆదాయం ఉన్న వారికి డాక్టర్ వై.ఎస్.ఆర్ ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని గొప్పలు చెబుతున్నారు. కార్డులు చేతుల్లో తీసుకునేవారు సంతోషంతో సంబరపడిపోతున్నారు. తమకు ఆరోగ్య సమస్య వస్తే రూ.25 లక్షల వరకు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని భావిస్తున్నారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి వెయ్యిరూ పాయల బిల్లు దాటితే ఆరోగ్య శ్రీ కింద అమలు చేస్తామని చెప్పారు. గతం 1050 నుంచి 2350 వ్యాధులకు పథకం వర్తింపజేశారు. ప్రస్తుతం దానికి ఒకేసారి 3257 వ్యాధులకు వైద్యం కావడం లేదు. నెల్లూరు నగరంలో నారాయణ, మెడికోవర్ ఆసుపత్రుల్లో మాత్రమే ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తున్నారు. వైసిపి నేతలు, అధికారులు ఇంటింటికీ తిరుగుతూ డప్పులు కొట్టుకుంటూ ఆరోగ్య శ్రీ పథకం కార్డులు పంపిణీ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తితంగా 7.57,754 కార్డులు జారీ చేస్తున్నారు. 120 ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ వైద్యం చేస్తున్నామని చెబు తున్నారు. అందులో 64 ప్రభుత్వ, 28 ప్రయివేటు, 28 డెంటల్ ఆసుపత్రులున్నాయి. ఇందులో కేవలం రెండు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మాత్రమే పథకం అమలు చేయడం చిత్రం, విచిత్రం..


ప్రజలకు పంపిణీ చేస్తున్న స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డులు


కావలిలోని బృందావన కాలనీలో ఎంఎల్‌ఎకి తన ఆవేదన చెప్పి కన్నీరుమున్నీరు అవుతోన్న కీర్తి

భర్త ప్రాణం కోసం కన్నీరు మున్నీరు..!

కావలి నియోజవర్గంలోని కప్పరాళ్లతిప్ప గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు బొప్పు రమేష్ ఒంగోలు నుంచి పదిరోజుల క్రితం స్కూటర్‌లో నెల్లూరు వస్తున్నారు. ఉలవపాడు వద్ద బ్రేక్ వేయడంతో ప్రమాదం జరిగింది. అక్కడ నుంచి హుటాహుటిన ఒంగోలు సంఘమిత్ర ఆసుపత్రికి తీసుకెళ్లారు. రోజు కూలీ పనులు చేస్తూ జీవించే పేద కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో ఆరోగ్య శ్రీకార్డు తీసుకొని రమేష్‌ను నెల్లూరు తీసుకొచ్చారు. తొలుత నారాయణ ఆసుపత్రికి తీసుకెళ్లారు. తలకు దెబ్బతగిలిందని, ఇక్కడ వైద్యులు లేరని చెప్పడంతో అక్కడ నుండి మెడికోవర్ ఆసుపత్రికి వారం రోజుల క్రితం తీసుకొచ్చారు. ఆరోగ్య శ్రీ కార్డు చూపించినా నగదు చెల్లించాలని చెప్పడంతో అప్పులు చేసి రూ.50 వేలు చెల్లించారు. ఐసియులో వైద్యం చేశారు. బిల్లు రూ.2 లక్షలకు చేరింది. ఆరోగ్య శ్రీ రాదని, మొత్తం డబ్బులు చెల్లించాలని ఆసుపత్రి యాజమాన్యం పట్టుపట్టింది. తమ వద్ద అంత లేదని చెప్పడంతో ఆయనను జనరల్ వార్డుకు మార్చారు. ఎముకలు రెండు చోట్ల విరిగాయని, మిగిలిన మొత్తం చెల్లిస్తే వైద్యం చేస్తామని లేదంటే రోజు బిల్లు పెరుగుతుంటుందని ఆసుపత్రి యాజమాన్యం చెబుతోంది. ఆరోగ్య శ్రీ కార్డు ఉందని చెబితే కథలు చెబుతూ ఉచిత వైద్యం అందించడం లేదు. తమ భర్త ప్రాణాలు కాపాడాలని బాధితురాలు ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కాళ్లమీద పడి బోరుమంది. ఎంఎల్‌ఎ ఫోన్ చేస్తే ఆరోగ్య శ్రీ పెట్టామని చెబుతున్నారు. నగదు చెల్లించాలని మెలికపెడుతున్నారు. ఏం చేయాలో తెలియక నిరుపేద మహిళ తన భర్తను కాపాడు కోడానికి ఏం చేయాలో తెలియక అందరినీ ప్రాథేయ పడుతోంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఆరోగ్య శ్రీ కార్డు ఏం చేసుకోవాలి, ఎక్కడ పెట్టుకోవాలో అధికారులు చెప్పాలి.

అంగన్‌వాడీలపై పోలీసుల ప్రతాపం

- ◆ మంత్రి 'కాకాణి' క్యాంప్ కార్యాలయం ముట్టడికి యత్నం
- ◆బలవంతగా నెట్టేసిన పోలీసులు
- ◆గాయపడ్డ ఇద్దరు అంగన్‌వాడీలు
- ◆ సిఐటియు నాయకుల అరెస్టు, విడుదల

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతి పక్ష హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు చేసిన హామీలను అమలు చేయాలని కోరుతూ శాంతి యుతంగా నగరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాల యం ఎదుట నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరం వద్ద శనివారంఉద్రిక్తత నెలకొంది. 19వ రోజు నిరసనలో భాగంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు అంగన్‌వాడీలు యత్నించారు. శిబిరం నుంచి ప్రదర్శన ప్రారంభించారు. ఈ ప్రదర్శనకు సిఐటియు జిల్లా నాయకులు నేతృత్వం వహించారు. మంత్రి క్యాంపు కార్యాలయం వరకు అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించి వినతిపత్రం అందజేస్తామని పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల నుంచి ఎటువంటి స్పందన రాక పోవడంతో ప్రదర్శనగా వెళ్లేందుకు సిద్ధపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి.వి ప్రసాద్, కె.అజయ్‌కుమార్, సిఐటియు నగర కమిటీ నాయకులు జి.నాగేశ్వరరావు, రూరల్ నాయకులు బత్తల కృష్ణయ్య, కిన్నెర కుమార్, కొండా ప్రసాద్‌లను అరెస్టు చేసి వాహనం ఎక్కించారు. నేతలను పోలీసులు అరెస్టు చేసి వాహనం ఎక్కించడాన్ని అడ్డుకునేందుకు అంగన్‌వాడీలు సిద్ధమయ్యారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు, మహిళా పోలీస్ కానిస్టేబుల్స్ అడ్డుకున్నారు. అంగన్‌శాడీలు పోలీసు వాహనాన్ని అడ్డుకుని ముందుకు, వెనుకకు వెళ్లనివ్వకుండా వందల సంఖ్యలో బైటాయించారు. మరోవైపు సిఐటియు నాయకులను అరెస్టు చేసిన సమాచారం తెలుసుకున్న మున్సిపల్ కార్మికులు, జనసేన నాయకులు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్దకు చేరుకున్నారు. పోలీసు చర్యలను ఖండించారు. అంగన్‌వాడీ చర్యలను భగ్నం చేసేందుకు మహిళా పోలీసులు తీవ్ర ప్రయత్నించారు. వాహనానికి అడ్డుగా రోడ్డుపై పడుకున్న అంగన్‌వాడీలను ఇష్టా నుసారంగా లాగడంతోపలువురు అంగన్‌వాడీలకు స్వల్ప గాయాలయ్యాయి. ఆత్మకూరు ప్రాంతానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త కాలికి గాయమైంది. నెల్లూరుకు చెందిన మరో ఇద్దరు అంగన్‌వాడీల చేతులకు గాయాలు కావడంతో జిజిహెచ్‌కి తరలించారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలీసులు సిఐటియు నాయకులను విడుదల చేయలేదు. తెల్లని కాగితాలపై సంతకాలు చేయించుకొని పోలీసు వాహనం నుంచి దింపేసి వెళ్లిపోయారు.


సిఐటియు నాయకులను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీస్ వాహనాన్ని అడ్డుకుంటున్న అంగన్‌వాడీలు


సిఐటియు నాయకులను అరెస్టు చేసి పోలీసు వాహనంలో తీసుకెళ్తున్న దృశ్యం

పలు సెంటర్లలో నిరసన ప్రదర్శనలు

అంగన్‌వాడీ కార్యకర్తల నిరవధిక సమ్మె సందర్భంగా సిఐటియు నాయకులను పోలీసులు అక్రమ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నగరం, రూరల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆటో కార్మికులు, మున్సిపల్, ఆటో యూనియన్ కార్మికులు, యువజన సంఘం నాయకులు, ఐద్వా సంఘం నాయకులు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. జిల్లా ఆటో కార్మిక సంఘం, సిఐటియు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నిరసన చేపట్టారు. ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె, సురేష్, రూరల్ కార్యదర్శి ఎం, సుధాకర్ ,అధ్యక్షులు కె శ్యాంసన్,శాఖ కార్యదర్శి టి. వెంకీ, నాయుకులు లవన్, సుబ్బయ్య, హరి, చందు, కుమార్ పాల్గొన్నారు.

సిఐటియు నాయకుల అరెస్టు అక్రమం : సిపిఎం

అంగన్‌వాడీ కార్యకర్తలకు వైసిపి ప్రభుత్వం చేసిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా మంత్రి కాకాణి క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐటియు నాయకులను పోలీ సులు అక్రమ అరెస్టులకు పాల్పడ్డారని, ఈ అరెస్టులను సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఖండించారు. అరెస్టు చేసిన నాయకులను భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఒపిడిఆర్ ఖండన

అంగన్‌వాడీలపై పోలీసులు ప్రతాపం చూడటం, వారి ఆందోళనకు నేతృత్వం వహిస్తున్న సిఐటియు నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఒపిడిఆర్ నాయకులు శివశంకర్ ఖండించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

అన్నదానం మిన్న

పొదలకూరు : ఓ దంపతుల తమ పిల్లల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పొదలకూరులోనిలక్ష్మీ వద్ధాశ్రమంలో ఉన్న వద్ధులకు అన్నదానం చేశారు. పొదలకూరుకు చెందిన దర్శి యుగేష్, నవ్య ఈ కార్యక్రమం చేపట్టారు. వారిని వద్ధులు ఆశీర్వదించారు.

ఎంపిడిఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - ఉలవపాడు : ఉలవపాడు ఎంపిడిఒగా ఎన్ విజయ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరిం చారు. ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఎంపిడిఒగా పనిచేస్తూ బదిలీపై విజయ ఇక్కడి వచ్చారు. ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఎల్. చెంచమ్మ ఆమెకు స్వాగతం పలికారు. చెంచమ్మ ఇక్కడే ఇఒపిఆర్‌డిగా ఉద్యోగ బాధ్యతలు కొనసాగిస్తారని పేర్కొన్నారు. మండల ప్రజల, అధికారుల సహాయ సహకారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తాని విజయ పేర్కొన్నారు.

అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ :నెల్లూరు ప్రశాంతి నగర్‌లోని బ్రహ్మానందపురంలోని అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్లో శనివారం రొటేరియన్ కొండా శేఖర్ రెడ్డి రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ రొటేరియన్ ఓమ్మిన సతీష్ బాబు, రోటరీ క్లబ్ ఇమీడియట్ పోస్ట్ డిస్టిక్ గవర్నర్, స్కూల్ అకాడమిక్ డీన్ కళా కష్ణస్వామి స్కూల్ కరెస్పాండెంట్ పెనుబల్లి కష్ణ చైతన్య వైస్ ప్రిన్సిపాల్ సురేష్ అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్ 2024 సంవత్సర క్యాలెండర్‌ఐు ఆవి ష్కరిం చారు. 1 ,2వ తరగతి 8.9 తరగతి విద్యార్థులు, ఈటీవీ ఫేమ్ జబర్దస్త్ కామెడీ షో నటులు నెల్లూరు నివాసి అయిన నెల్లూరు శీను ప్రదర్శించబడిన పప్పెట్ షో కార్యక్రమం పిల్లలను ఎంతో అలరించింది. ఈ సందర్భంగా ఆలూరి శిరోమణి శర్మ ఆధ్వర్యంలో అవెన్యూస్ రోటరీ క్లబ్ వారు వేద పండితులను సన్మానించారు. అనంతరం వేద పండితులు వేద పారాయణం చేసి స్కూల్ పిల్లలను ఆశీర్వదించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



టిడిపిలో పలువురు చేరిక

నెల్లూరు అర్బన్: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 38వ డివిజన్, టెక్కేమిట్టకు చెందిన షేక్ రియాజ్, షేక్ గౌస్ వారి మిత్రులు శనివారం రూరల్ ఎంఎల్‌ఎ కార్యాలయంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. క్లస్టర్ ఇంఛార్జీ అల్లాబక్షు, టీడీపీ నాయకులు వంటేరు శ్రీనివాసరావు, మౌలానా అజీజ్, మదార్, విష్ణు ప్రియ, శెట్టిపల్లి అనిల్, రియాజ్, బషీర్, బాషా, మహేష్, కే. పద్మావతి, హమీద్, మస్తాన్, యూనస్, సాజీద్ ఉన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

కలువాయి :మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి లక్ష్మి దేవి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జెడ్‌పిటిసి అనీల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. తాగునీరు, పారిశుధ్యం, గహ నిర్మాణాలు, సాగు నీరు తదితర అంశాలు చర్చకు వచ్చాయి. నూకనపల్లి సర్పంచ్ కష్ణయ్య తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పరిష్కరించాలని సమా వేశం దృష్టికి తీసుకొచ్చారు.ఎంపిడిఒ గోవర్ధన్, వైస్ ఎంపిపి పెంచల నరసా రెడ్డి, ఇఒ పిఆర్‌డి ఆర్ డి నారాయణ, సచివాలయం సిబ్బంది సర్పంచ్‌లు ఉన్నారు.

ఇంటింటా 'ఇంటూరి' ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : సిఎం జగన్మోహన్‌రెడ్డి తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని, సూట్ కేస్ కంపెనీలు సష్టించి వేల కోట్లు దోచుకోబట్టే 16 నెలలు జైల్లో ఉండాల్సి వచ్చిందని, ఒక్క ఛాన్స్ అని చెప్పి రాష్ట్రాన్ని కూడా అదేవిధంగా దోచుకున్నాడని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కందుకూరు పట్టణంలోని 4వ వార్డు జనార్ధనస్వామి గుడి, నల్ల మల్లి వారి తోట ప్రాంతాల్లో శనివారం నిర్వహించారు. నాగేశ్వరరావు మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు మచ్చా మనోహర్ నాయకులు వలేటి వెంకటేశ్వర్లు, గుమ్మా శివ, నందికనమల లక్ష్మణరావు, బొల్లినేని నాగేశ్వరరావు, వెల్లంపల్లి కష్ణ, నారాయణ జయరాం, మణికంఠ, పార్టీ నాయకులు చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, రాయపాటి శ్రీనివాసరావు ఉన్నారు.



జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు :రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని రైతు సంఘం నెల్లూరు జిల్లా కన్వీనర్ ఎస్‌కె శానవాజ్ పేర్కొన్నారు. స్థానిక కోటారెడ్డిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 2న నెల్లూరులో రైతు సంఘం జిల్లా మహాసభ జరుగు తుందని జయప్రదం చేయాలని కోరారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, రైతు సంఘం నాయకులు ఎం లక్ష్మీనారాయణ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దర్గా బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్ ఉన్నారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి - ఉలవపాడు : మద్యం అక్రమంగా విక్రయిస్తున్న పలువురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 49 మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్నారు. శనివారం రామా యపట్నం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న చెలికల వెంకటేశ్వర్లు 34 మద్యం సీసాలు, కరేడు పంచాయితీ వాక గ్రామంలో పోడమేకల చెంచయ్య వద్ద 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ బాజీరాం రెడ్డి తెలిపారు.

కళాశాలలో పరిశీలన

ఉలవపాడు :ఉలవపాడు జివిఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ముగ్గురు సభ్యుల టీమ్ కళాశాలలో పరిశీలించింది. ఈ కార్యక్రమానికి న్యాయ పీర్ టీం చైర్‌పర్సన్ డాక్టర్ అజ్మీర్ సింగ్ మాలిక్, వైస్ ఛాన్సర్ గా చౌదరిలాల్ ,యూనివర్సిటీ హర్యానా నెంబర్ కోఆర్డినేటర్ గా ప్రొఫెసర్ అజిత్ పాల్ గణిత , స్టాటస్సిక్ విభా గపతి ఉత్తరప్రదేశ్ కోఆర్డినేట్ నెంబర్ గా డాక్టర్ కిరణ్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆచార్య యూనివర్సిటీ మేనేజ్మెంట్ అండ్ సైన్స్ బెంగళూరు సభ్యులు ఉన్నారు. కళాశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిం చారు. వివిధ అం శాలపై విస్తతంగా చర్చించారు, వివిద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు తిలకించారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఉలవపాడు : ఈనెల 31వ తేదీ ఆదివారం బిసిల రాజ్యాధి కారం కోసం కోసం రథయాత్ర జరుగుతుందని రాష్ట్ర బిసి కార్యదర్శి గురజాల ప్రసాదరావు తెలిపారు. శనివారం అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ఆదివారనాడు ఈ రథయాత్ర ఉలవపాడు వస్తుందని పేర్కొన్నారు. బిసిలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో బిసి నాయకులు వెంకటేశ్వర్లు, కిషోర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

దళిత రైతులను మోసం చేసిన సిఎం : టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు : వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత దళిత రైతుల దగ్గర ఉన్న అసైన్‌మెంట్ భూములను జగనన్న కాలనీలు పేరుతో బలవంతంగా లాక్కొని దళితరైతులను దగాచేశారని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడారు. టిడిపి అధికారంలో ఉండగా ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు దళితరైతులు, కూలీలకు పేదలకు అసైన్‌మెంట్ భూములను పంచిపెట్టి భూములకు యజమానులను చేశారని మోషే గుర్తుచేశారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తూ


కందుకూరులో..

అంగన్‌వాడీల రాస్తారోకో

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని సచివాలయాలు వద్ద అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సచివాలయ కార్యదర్శులకు శనివారం వినతిపత్రాలు అందజేశారు. నెల్లూరులో అరెస్టు చేసిన సిఐటియు నాయకులను విడుదల చేయాలని కోరుతూ నిరాహార దీక్ష శిబిరం వద్ద నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు ప్రదర్శన చేపట్టారు. అనతరం రాస్తారోకో, మానవహారం నిర్వహించారు. అంగన్‌శాడీ ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు, సిఐటియు నాయకులు ఎస్ ఏ గౌస్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరితే అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. రాస్తారోకో అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. జరీనా, అనురాధ ,మాధవి, అనురాధ , సిఐటియు పట్టణ అధ్యక్షులు డి రామ్మూర్తి గారు ఎస్ పవన్ కుమార్ గారు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : సిఎం జగన్మోహన్‌రెడ్డి మహిళలపై ఉక్కుపాదం మోపి అరెస్టులు చేయటం దుర్మార్గం అని సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు వేగూరు వెంకయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ వర్కర్లను అక్రమంగా అరెస్టులు చేసి తరలించడాన్ని నిరసిస్తూ శనివారం తోటపల్లిగూడూరు మండలం నరుకూరు సెంటర్లో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడారు. అరెస్ట్ లతో ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. . ఆశా వర్కర్ల నాయ కులు మధుసూదనమ్మ, విజయమ్మ, హేమ, అంగన్వాడీ నాయకులు కవిత, ఆటో యూనియన్ నాయకులు శివ, పరుశు రామయ్య, గోపి ఉన్నారు.

గుడ్లూరు : అంగన్వాడి లకు, కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యు టి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అన్ని సచివా ల యా ల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. గుడ్లూరు1,2, గుళ్ల పాలెం, దారకాని పాడు, బసిరెడ్డి పాలెం , పొట్లూరు, పర కండ్ల పాడు, చే వూ రు, చిన లా టరి పి సచి వా ల యా లలో ధర్నాలు జరిపి వినతి పత్రాలు సమర్పించారు. గుడ్లూరు 1 సచివాలయం వద్ద జరిగిన ధర్నా లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె పద్మజ కొట్టే వెంకయ్య,కె జ్యోతి, వై ధనలక్ష్మి,కె. రమాదేవి,కె. శారద మరియ, ఎస్తెరమ్మ,ఎస్‌కె ఖజాభి రాధ సెక్టార్ లీడర్లు డి రమాదేవి గీత తిరుపతమ్మ, ఆదిలక్ష్మి ఎస్‌కె అమిరున్నిష పి. కషకుమారి, రజని దేవరాజితం, శివ లీల దనమ్మ, మీన, వసంత చిన్నమ్మాయి పాల్గొన్నారు.

ఉలవపాడు : గత 19 రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో తాము చేస్తున్న న్యాయమైన సమ్మెను,డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాలని మండలంలోని అన్ని సచివాలయాల్లో సచి వాలయ అడ్మిన్ లకు వినతి పత్రాలు ఇచ్చారు. సిఐటియు ఉలవపాడు మండల అధ్యక్షులు వాకా లతారెడ్డి, అంగన్వాడి యూనియన్ ఉలవపాడు ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇంది రావతి, అంగన్వాడి యూనియన్ నాయకులు కత్తి బుజ్జమ్మ, ఎం పద్మ, సిహెచ్ పద్మజ,గీత, ప్రవీణ, పి ప్రసన్న, యు నాగమణి,జయ, జ్యోతి, కే శైలజ,డి. వరలక్ష్మి ఎస్ కే.షాహీనా, రమ్యకష్ణ, ప్రేమ్ కుమారి, శోభారాణి ఉన్నారు.

వలేటివారిపాలెం : గత 19 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించమని న్యాయమైన సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వ అంగన్‌వాడీలపై ప్రభుత్వం అసత్యపు ప్రచారాలు చేయడం దారుణమని సిఐటియు జిల్లా నాయకులు జీవీబీకుమార్ పేర్కొన్నారు. అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా శనివారం వలేటివారిపాలెం మండలంలో ఉదయం అన్ని సచివాలయాల్లో అడ్మిన్ లకు వినతి పత్రాలు ఇచ్చారు. నెల్లూరులో అంగన్‌వాడీలపై పోలీసుల ప్రతాపాన్ని నిరసిస్తూ సాయంత్ర వలేటివారిపాలెం మండల కేంద్రంలో భారీ ప్రదర్శన మానవహారం నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు జీవీబీకుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్. సరస్వతి,ఏ.పి రైతు సంఘం జిల్లా నాయకులు మాదాల రమణయ్య తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఎం.జయలక్ష్మి అధ్యక్షత వహించారు. సిఐటియు మండల కార్యదర్శి సాదు చెన్నకేశవులు, అంగన్వాడీ యూనియన్ మండల నాయకులు ఏ అరుణ,కే.రాధ,జ్యోతి, కే చెంచులక్ష్మి, పి సంపూర్ణ, రాజ్యం,ఉషా, గోవిందమ్మ, సుజాత, అమర జ్యోతి, హెల్పర్లు దివ్యభారతి, సుజాత, శిరీషా, సుభాషిని, అమీనా, మల్లేశ్వరి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.


గుడ్లూరులో..


వలేటివారిపాలెం..


తోటపల్లి గూడూరులో..



ఉలవపాడులో..

మున్సిపల్ కార్మికుల నిరసనలు

ప్రజాశక్తి-నెల్లూరు :కరోనా సమయంలో ప్రజారోగ్య పరిరక్షణకు తమ కుటుంబాలను పక్కన పెట్టి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించి 'కరోనా వారియర్స్' కీర్తింపబడ్డ మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె ఐదో రోజుకు చేరింది. శనివారం ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్లో మున్సిపల్ కార్మికుల వినూత్న రీతిలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు.రూరల్ కమిటీ ఆధ్వర్యంలో దర్గామిట్ట ప్రాంతంలోని బొల్లినేని సెంటర్ నుంచి విఆర్‌సి సెంటర్ వరకు నల్లదుస్తులు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నగర కమిటీ నిర్వహించిన నిరసన కార్యక్రమం చేపట్టగా, సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ ఆధ్వర్యంలో రూరల్ కమిటీ నిరసన కార్యక్రమం చేపట్టింది. నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రలు చేసిన సమయంలో, ప్రతి పక్షహోదాలో ఎన్నికల ప్రచార సభల్లో మున్సిపల్ కార్మికులకు చేసిన హామీలు అమలు చేయకపోగా, అమలు చేయాలని కోరుతున్న కార్మికులపై బెదిరింపు చర్యలకు పాల్పడటం సరైన చర్య కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరవధిక సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులపై ఎన్ని నిర్బంధాలుసృష్టించినా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరిం చుకొనేటంత వరకు నిరవదిక సమ్మెను విరమించే ప్రసక్తే లేదన్నారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర కమిటీ నాయకులు జిల్లా కార్యదర్శి కె. పెంచల నరసయ్య, నగర అధ్యక్ష, కార్యదర్శులు సునీల్, అశోక్, నాయకులు కొండమ్మ, భాగ్యమ్మ, కామాక్షమ్మ,సలోమి,శ్రీనివాసులు, కష్ణ, బాలు, సురేంద్ర, షబ్బీర్, మరియన్న, ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రూరల్ అధ్యక్షురాలు సుజాతమ్మ,కార్యదర్శి దేశమూర్తి, రూరల్ ఆటో కార్మిక సంఘం కార్యదర్శి సుధాకర్, ఆదిలక్ష్మమ్మ, వెంగమ్మ, కొండ్రలావు, భారతి, వజ్రమ్మ ఉన్నారు.


నెల్లూరు నగరంలో..


నెల్లూరు రూరల్లో..



అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర అభివద్ధికి, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిందని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. శనివారం మండలంలోని సౌత్ ఆములూరులో మంత్రి పలు అభివద్ధి పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తాను అధికార పార్టీ ఎంఎల్‌ఎ, మంత్రిగా సర్వేపల్లి నియోజ కవర్గంలో అనేక అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానన్నారు. వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, సచివాలయాల కన్వీనర్ తలమంచి సురేంద్ర బాబు, జెడ్పిటిసి శేషమ్మ, శ్రీనివాసులు నాయుడు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, వైద్య, ఆరోగ్య, మార్కెటింగ్, పంచాయతీ రాజ్ అధికారులు ఉన్నారు.

ముగ్గురికి ఏడేళ్ల జైలు

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు మండలం చెమిడిదిపాడుకు చెందిన ముగ్గురికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ ఒంగోలు జిల్లా కోర్టు తీర్పుచెప్పినట్లు గుడ్లూరు ఎస్‌ఐ రాములు తెలిపారు. 2012లో రేణుక (17) మరణానికి కారణమైన మతురాలి భర్త జలగం మహేంద్ర, మామ జలగం మాల కొండయ్య, అత్త జలగం సావిత్రికి ఈ శిక్ష విధించినట్లు పోలీసులు శనివారం తెలిపారు. 2012లో వివాహమై ఏడాది గడవక ముందే అదనప కట్నం తేవాలని భర్త, అత్తమామలు వేధింపులు తట్టుకోలేక రేణుక పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో నలుగురు పెద్దలు గ్రామస్తులు నచ్చజెప్పి రేణుకని అత్తింటికి పంపించారు. అదనప కట్నం కోసం మళ్లీ తీవ్రంగా వేధించడంతోపాటు కొట్టి గాయపరచడంతో గత్యంతరం లేక సమీపంలో ఉన్న బావిలో పడి మరణించింది. రేణుక తల్లి సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. విచారణ జరిపిన పోలీసులు నివేదిక కోర్టులో సమర్పించారు. దీంతో ఒంగోలు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి విచారించి ఏడేళ్లు జైలు శిక్షకట్నం గా తీసుకున్న డబ్బులు బంగారం తిరిగి చెల్లించాలని తీర్పునిచ్చారని పోలీసులు తెలిపారు. రేణుక మరణించే నాటికి ఉన్నఏడు నెలల బాబును రేణుక తల్లి సుశీల పెంచుకుంటుంది కోర్టులో ఎట్టకేలకు న్యాయం జరిగిందని రేణుక తల్లి సుశీల తెలిపింది.

కుర్లపల్లి రైతులు ఉద్యమ బాట..

ప్రజాశక్తి-ఉదయగిరి : 167 ఎన్‌హెచ్ హైవే భూ సేకరణలో నష్టపోయిన రైతుల భూ పరిహారం పెంపుకు కుర్లపల్లి రైతులు ఉద్యమ బాట పట్టారు. శనివారం మండల పరిధిలోని శకునాలపల్లిలో హైవే పరిహార పెంపుపై ఓ కమిటీ గ్రామ రైతులు విడుదల చేసి ఉద్యమం త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఇందులో భాగంగా కుర్లపల్లి గ్రామస్తులు కాశినాయన సెంటర్లో వ్యాపార్లు ఏర్పాటు చేసి గ్రామస్తులు మాట్లాడారు. దుత్తలూరు నుండి సీతారామపురం వరకు 167 ఎన్‌హెచ్ హైవే రహదారి విస్తరణకు సంబంధించి భూసేకరణ పరిహారం పెంపు కోసం విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కలెక్టర్ తగు న్యాయం చేయాలని కోరారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి-సీతారామపురం : అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న వ్యక్తిని శనివారం ఎస్‌ఇబి ఎస్ఐ అనూష మారుమేనుంలో వెళ్లి చాకచక్యంగా అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 16 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎస్ఐ అనూష వివరాలను వెల్లడించారు. సీతారామపురంలోని కురవ వీధికి చెందిన ఆదోని ఏడుకొండలు అనే వ్యక్తి ప్రతిరోజూ అధిక మొత్తంలో మద్యం బాటిళ్లను సేకరించి తహశీల్దార్ కార్యాలయ సమీపాన ఫ్రీజర్ బాక్సులను నిల్వ ఉంచే గదిలో మద్యం బాటిళ్లను నిల్వ చేసుకుని ప్రతిరోజూ ఉదయాన్నే, రాత్రి సమయంలో అధిక మొత్తానికి అమ్ముకుంటున్నాడనే సమాచారం రావడంతో శనివారం ఉదయాన్నే మారుమేనంలో వచ్చి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న 16 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేశామన్నారు.

దుప్పట్లు పంపిణీ అభినందనీయం

ప్రజాశక్తి-కలిగిరి : ప్రస్తుత సీజన్లో గ్రామీణ ప్రాంతాలలోని పేద దళిత, గిరిజనులకు దుప్పట్ల పంపిణీ అభినందనీయమని మండల గ్రామీణ నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ మసూద్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని దూబగుంటలో దళిత, గిరిజనులకు సత్యాదయ ఫౌండేషన్ సౌజన్యంతో కావలి శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ పొన్నగంటి మాధవి ఆధ్వర్యంలో 100మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. పాశాల ఉపాధ్యాయులు లక్ష్మయ్య దూబగుంటలోని పేదల పరిస్థితిని తెలిపిన క్రమంలో సత్యాదయ ఫౌండేషన్ తాడిశాల బిందు సౌజన్యంతో పంపిణీ చేసినట్లు మాధవి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.రమణమ్మ, కమల్‌కుమార్, పద్మ, ట్రస్ట్ ప్రతినిధులున్నారు.

అంత్యక్రియలకు రూ.10వేలు వితరణ

ప్రజాశక్తి-కావలి : పచ్చవ శేషగిరి రావు అంత్యక్రియలకు దాతల ద్వారా వచ్చిన విరాళాలు నుండి తక్షణ ఆర్థికసాయంగా రూ.10వేలను ఆయన భార్యకు, బ్రాహ్మణ మహాసభ ప్రెసిడెంట్, ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.మధుసూదనరావు, సంఘ బాధ్యులు 'బెస్ట్ 'ప్రసాద్ అందజేశారు. తక్షణ సాయంగా నగదును అందించి నందుకు శేషగిరిరావు కుటుంబం బ్రాహ్మణ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.

బాషాకు సన్మానం

ప్రజాశక్తి-కావలి : హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాజ గానసభ మందిరంలో శనివారం జరిగిన సన్మాన కార్యక్రమంలో "తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్" ఆధ్వర్యంలో హ్యూపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్.మస్తాన్‌బాషా మాచవరం గౌరీశంకర్ సామాజిక సేవా రంగంలో సామాజిక సేవారత్న జాతీయ పురస్కారాన్ని అందజేసి దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కళాకారులు, కవులున్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్లను జనవరి, ఫిబ్రవరిలోగా అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య ప్రకటనలో తెలిపారు. ఈ లైఫ్ సర్టిఫికెట్లను ట్రెజరీ కార్యాలయం లోగాని, పెన్షనర్స్ భవనంలోగానీ, ఏదైనా నెట్ సెంటర్లోగానీ ఇవ్వొచ్చన్నారు. ఇందుకు ఆధార్ కార్డు, పి.పి.ఒ. నెంబర్, పి.పి.ఒ. ఐడి నెంబర్, బ్యాంకు అకౌంట్ నెంబర్, ఫోన్‌ను వెంట తెచ్చుకోవాలని తెలిపారు.

మీసేవ లాగిన్‌కు రూ.5 లక్షలు డిమాండ్

- ఆరోపించిన బాధితుడు సోమినేని మురళీకృష్ణ

ప్రజాశక్తి-కావలి : మీ సేవ లాగిన్ రీ ఓపెన్ చేయాలంటే కావలి తహశీల్దార్ మాధవరెడ్డి రూ.5లక్షలు లంచం డిమాండ్ చేశారని బాధితుడు సోమినేని మురళీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానికంలోని "అర్బలిస్ క్లబ్"లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తన మీ సేవా సర్వీసును తహశీల్దార్ నిలుపుదల చేశారని, లాగిన్ ఇవ్వాలంటే రూ.5 లక్షలు ఇవ్వాలని వేధించినట్లు తెలిపారు. తనకు జరిగిన అన్యాయంపై తాను విజిలెన్స్ ఎంక్వయిరీకైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. త్వరలో స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి జరిగిన విషయాలను అర్జీ రూపంలో అందజేసి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఉన్నతాధికారులు విచారించి న్యాయం చేయాలన్నారు.

బడుగువర్గాలకు కానుకలు ఇవ్వాలి

ప్రజాశక్తి-కావలి : గతంలో ప్రభుత్వాలు క్రిస్మస్, సంక్రాంతి, రంజాన్ పండుగల తోపాటు జనవరి ఫస్ట్‌కు కూడా పేదల వస్తువులతో కూడిన నిత్యావసర వస్తువులతోపాటు బ్యాగ్ కూడా ఇచ్చి, 25 కిలోల బియ్యం ఇచ్చి, పేదవారు పండుగ పూట చిన్న పండుగ చేసుకునేవారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. శనివారం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పండుగ పూట పస్తులు ఉండాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ఆర్థికసాయం నుండి ప్రజా పంపిణీ ద్వారా పండుగ కానుకలు ఇచ్చి పండుగ పూట తీపి వంటకాలు చేసుకుని చిన్న పండగ ఆయినా చేసుకోవాలని ప్రభుత్వం కానుకలు ఇవ్వాలన్నారు. జరుగుమల్లి విజయరత్నం, లక్ష్మీనర్సు, చౌటూరి వెంకటరత్నం, తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి 11వ వార్డు అంబేద్కర్ నగర్లో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్‌కు గురై ఇల్లు కాలిపోయిన విషయం తెలిసి శనివారం కావలి జనసేన ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ పరామర్శించి, రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన వార్డ్ ప్రెసిడెంట్ జ్యోతి ప్రభాకర్ (జాన్), పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీహరి ద్వారా తెలుసుకుని ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తిరుమలశెట్టి సుధీర్, మస్తాన్, మాల్యాద్రి, కృష్ణయ్య, శ్రీను, చీకటి శ్రీను, ఎం.ఆనంద్, సిహెచ్.వెంకటేశ్వర్లు, మాధవన్, రఘునేంద్ర, బాబు, తదితరులు పాల్గొన్నారు.

చెస్‌లో 'శ్రీచైతన్య' విద్యార్థిని సత్తా..

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి యూనివర్సిటీ స్థాయిలో కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీలో నిర్వహించిన చెస్ పోటీలో శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థిని ఉప్పాల రమ్య ప్రథమ స్థానంలో విజయం సాధించింది. అనంతరం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, డైరెక్టర్ పి.జానకిరామ్, ప్రిన్సిపాల్ పి.వి.రావు మాట్లాడుతూ తమ విద్యార్థులను ఉన్నత విలువలతో కూడిన విద్యతోపాటు క్రీడలకు పెద్దపీట వేస్తామని తెలిపి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎం.రవికుమార్ ప్రిన్సిపాల్ (నాక్), బోధన సిబ్బంది, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.తిరుపాలు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో తనిఖీలు

ప్రజాశక్తి-సంగం : స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆత్మకూరు డిఎస్‌పి కోటారెడ్డి తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి సిబ్బంది పనితీరు గురించి ఎస్ఐ నాగార్జున రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నేరాల నియంత్రణ కోసం ముమ్మరంగా ఆకస్మిక కార్యకలాపాలను పాల్గొనాలని కోరారు. అనంతరం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయనవెంట సంగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవినాయక్ ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో జెసి పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో నిర్దేశించిన వసతులు పొందరర్చుకోవాలా ఉండాలని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ తెలిపారు. కోవూరు మండలంలోని పాటూరు, కోవూరు, పడుగుపాడు ప్రాంతంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.పద్మజ, ఆర్ఐ రమణయ్య, వీఆర్‌ఒలు ప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, తదితరులున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎవిఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వరకుమార్ అన్నారు. ఎవిఎస్ అండర్ కళాశాల జోనల్ స్థాయి క్రికెట్ పోటీలు శనివారం ఆత్మకూరు జోనల్ స్థాయిలో శనివారం స్థానిక డాక్టర్ సామల రమయ్య - జానకమ్మ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ సింహాద్రి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ప్రారంభం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపల్ జి.వర కుమార్ పాల్గొని ప్రారంభించారు. యూనివర్సిటీ పరిశీలకులు సిహెచ్ మణికంఠ, టి శ్రీనివాసులు రెడ్డి, కళాశాల పిడి సింహాద్రి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని పచ్చిపాల రామానాయుడు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం అండర్ క్రీడలను గ్రామ సర్పంచ్ విజయ ప్రారంభించారు. ఎంపిడిఒ శ్రీహరి, ఉపసర్పంచ్ మైనుద్దీన్, ఎంపిటిసి రాజగోపాల్, ఎంఇఒలు రహీమ్, వై.వెంకటకృష్ణమ్మ, హెచ్‌ఎం నరసింహమూర్తి, పిడిలు దేవిక, చిట్టెలు, బి.రవి, పి.రామయ్య, మధుసూదనరావు, నాగరాజు, పిఇటిలు వెంకటసుబ్బమ్మ, సాయిలేఖ, నాగరాజు, తదితరులున్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

– పలుచోట్ల సిఐటియు నాయకుల అక్రమఅరెస్టుపై అంగన్‌వాడీలు, సిఐటియు నాయకుల ఖండనలు – పచ్చిగడ్డి, ఆకులు తింటూ నిరసన



అనంతసాగరంలో గడ్డి తింటూ అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-అనంతసాగరం : తమ సమస్యలను పరిష్కరించాలని శనివారం ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అనంతసాగరం, మర్రిపాడు మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు కూర్చుని పచ్చగడ్డి తింటూ నిరసన తెలియజేశారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్‌వాడీలకు కనీస వేతనాలు పెంచకపోవడం దారుణమన్నారు. సమ్మెలో జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు వేము పెంచలయ్య, ఆవాజ్ మర్రిపాడు నాయకులు రహంతుల్లా, యూనియన్ నాయకులు సునీత, లక్ష్మి, వసుంధర, నూర్జహా, భాగ్యమ్మ, మర్రిపాడు, అనంతసాగరం అంగన్‌వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : పాదయాత్రలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీల కోసం సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టే సమ్మెకు సహకరించే సిఐటియు జిల్లా నాయకులను అరెస్టు చేయడం జగన్ ప్రభుత్వానికి సరికాదని ఉదయగిరి సిఐటియు నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు విమర్శించారు. శనివారం 18వ రోజు సమ్మెలో సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టే సమ్మెలో సిఐటియు నాయకులను అరెస్టు చేయడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు ప్రమీల, చాంద్ బేగం, రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు, హెల్పర్లు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పిడి కార్యాలయం నుండి మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్తున్న సిఐటియు నాయకులను అంగన్‌వాడీ వర్కర్లను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ శనివారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.రఘురామమ్మ, వి.కామేశ్వరి మాట్లాడారు. తూ అంగన్‌వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, టి.మాల్యాద్రి, తుమ్మల వెంకయ్య, నరహరి, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : అంగన్‌వాడీల కోర్కెల పరిష్కారం కోసం చేపడుతున్న రిలే నిరాహార దీక్షలను శనివారం సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్ ప్రారంభించారు. అనంతరం రెండు టీములుగా ఏర్పడి అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లు ఆడుదాం ఆంధ్రా అనే టీం పేరుతో ముఖ్యమంత్రి మంత్రుల పేర్లతో మెడలో అట్టలు తగిలించుకొని కబడ్డీ ఆడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వై కృష్ణమోహన్, టీ మాల్యాద్రి, తుమ్మల వెంకయ్య, నరహరిలు మాట్లాడారు. దీక్షలో బి.ప్రశాంతి, పి.వెంకట రమణమ్మ, బి.విజయమ్మ, ఎం.శివ లీల, బి.భారతి, జె.మౌనిక, వి.తిరుపతమ్మ, పి రాజేశ్వరి, వి పావని కూర్చున్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రఘురామమ్మ, సుభాషిని, విజయలత, పెంచలమ్మ, ఆశ, కళావతి, విజయలక్ష్మి, తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నెల్లూరులోని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇంటి వద్ద ధర్నా కార్యక్రమానికి వెళతున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు మద్దతుగా వెళ్లిన సిఐటియు నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు అంగన్‌వాడీ నాయకురాళ్లు, సిఐటియు నాయకులు తెలియజేశారు. సమస్యలపై స్పందించి పరిష్కారం చేయకుండా ప్రభుత్వం పోలీసుల సహాయంతో ధమనకాండ చేయడం నిరసిస్తూ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు డివిజన్ నాయకులు జివి శివప్రసాద్, మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, జిల్లా కౌలు రైతుసంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, ఎపి రైతుసంఘం మండల కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం, ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు సుందరయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మంత్రి ఇంటి ముట్టడికి వెళుతున్న అంగన్‌వాడీ వర్కర్లకు మద్దతు వచ్చిన సిఐటియు నాయకులను అక్రమంగా అరెస్టు చేయడానిన ఖండిస్తున్నామని సిఐటియు నాయకులు గోనె దయాకర్ పేర్కొన్నారు. శనివారం కోవూరు ప్రాజెక్టు వద్ద అంగన్‌వాడీలు చేపడుతున్న ధర్నాలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గండవరపు శేషయ్య, మారుబోయిన సుబ్బారావు, షేక్ అప్రోజ్, అంగన్‌వాడీ నాయకులు ఎల్‌వి శేషమ్మ, విజయమ్మ, సుజాతమ్మ, సుభాషిని తదితరులున్నారు.



వరికుంటపాడులో ఆకులు తింటూ అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-వరికుంటపాడు : తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ శనివారం అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు షేక్ రజియా ఆధ్వర్యంలో వినూత్న రీతిలో ఆకులను తింటూ తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు జీతాలు పెంచకపోతే ఆకులు తిని బతకాల్సిందే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. 19రోజులుగా పోరాడుతున్నామని, ప్రభుత్వం కనీసం స్పందించలేదన్నారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే ఉరి తాళ్లే గతి అంటూ అంగన్‌వాడీలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా నిలిచిన సిఐటియు జిల్లా నాయకుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ శనివారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వ్యకాసం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, మండల సిపిఎం కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులు కోరుతున్న కోర్కెలు న్యాయమైన ప్రభుత్వం వెంటనే వాళ్ల కోరికలు తీర్చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, ప్రజాసంఘాల నాయకులు షేక్ జానీబాషా, పొతంశెట్టి శ్రీనివాసులు ఖాదర్‌భాషా, మాల్యాద్రి, మొలతాటి శ్రీనివాసులు, గారికిపాటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



సీతారామపురంలో ఒంటికాలుతో అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-సీతారామపురం : న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన దీక్ష 19వ రోజుకు చేరుకుంది. తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన దీక్షకు సిఐటియు నాయకులు కోడె రమణయ్య సంఘీభావం తెలిపి ఒంటి కాలిపై నిరసన వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి-కావలి : అంగన్‌వాడీలు, హెల్పర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జనసేన జిల్లా కార్యదర్శి సమ్మును వెంకటసుబ్బయ్య, కాపు సంక్షేమ నేతలు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట, అంగన్‌వాడీలు, హెల్పర్స్ నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో వారు పాల్గొని వారి సమ్మెకు తమ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో కె.ఎస్.ఎస్. కావలి నియోజకవర్గ అధ్యక్షులు సాదు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బెల్లం కొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పసుపులేటి బాబురావు, జనసేన సీనియర్ నాయకుల తోకల వెంకటేశ్వర్లు, పోలా సుధాకర్, యూత్ కావలి అధ్యక్షులు హరికృష్ణ, మహిళా అధ్యక్షురాలు గొప్పలు లక్ష్మి, ప్రసన్న, లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: దాదాపు 20 రోజులుగా ముందుగానే నోటీస్ ఇచ్చి అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సామాజిక కార్యకర్త సి శారద ప్రకనలో పేర్కొన్నారు. "రానున్న ఎన్నికల్లో ప్రభావం చూపే ఈ సమ్మెను ప్రశాంత పరిస్థితుల్లో ఆగేలా చేయడం శ్రేయస్కరమన్నారు. నూతన సంవత్సరంలో శుభప్రదమైన నిర్ణయం తీసుకుని అంగన్‌వాడీల సహకారం పొందే నిర్ణయంతో స్వాగతం పలకాలని కోరారు.

భద్రత లేని భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా తెచ్చిన భూ యాజమాన్య హక్కు 2022 చట్టంతో ప్రజల ఆస్తులకు విఘాతం కలిగించే విధంగా ఉందని ఈ చట్టాన్ని రద్దు



చేయాలని పట్టణంలోని పలు రైతు సంఘాల నాయకులు, న్యాయవాదులు, పలు పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ బస్టాండ్ నుండి భారీ ర్యాలీతో ఆర్‌డిఒ కార్యాలయం వరకు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ మధులతకు వినతి పత్రం అందజేశారు. న్యాయవాదుల సంఘం ఆల్ ఇండియా కిషన్ మోర్చా ఆధ్వర్యంలో ఎపి రైతుసంఘం మండల ప్రధాన కార్యదర్శి లక్కు కృష్ణ ప్రసాద్ ఈ ర్యాలీని నిర్వహించారు. న్యాయవాది కెవి శేషారెడ్డి మాట్లాడుతూ వెంటనే భూ యాజమాన్య హక్కు 2022 చట్టాన్ని రద్దు పరచాలన్నారు. ఈ చట్టం అమరులకు వస్తే భూ యాజమాన్యం హక్కు ప్రక్రియ అస్తవ్యస్తమవుతుందని ఆవేదన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య, తెలుగు రైతుసంఘం నాయకులు టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, చంద్ర వెంకటసుబ్బయ్య నాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లు, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, జిల్లా కౌలు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, జిల్లా కెవిపిఎస్ ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, టిడిపి లీగల్ అడ్వైజర్ లాయర్ రమణయ్య, సిపిఎం మాజీ కార్యదర్శి నాగేంద్ర, ఆత్మకూరు పురపాలక సంఘ మాజీ వైస్ చైర్మన్ సంధాని బాషా, కౌన్సిలర్లు సురా భాస్కర్ రెడ్డి, గౌస్‌బాషా, మండల అధ్యక్షులు సుంకర పెంచలయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి స్థిరాస్తులు వివాదాలు పరిష్కారించే సివిల్ కోర్టులను తప్పించి రెవెన్యూ ట్రిబ్యునళ్లకు అధికారులు కట్టబెట్టే భూహక్కుల చట్టం రద్దు చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, ఎపి వ్యకాసం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు డిమాండ్ చేశారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-బిట్రగుంట : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమం ఎంపిడిఒ వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కోవూరుపల్లి వైద్యాధికారి, పంచాయతీ కార్యదర్శి, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి-కావలి రూరల్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం నుండి కార్మికులు వినూత్న రీతిలో అర్ధ నగ్నంగా పనిముట్లు చేత పట్టుకొని ప్రదర్శనగా బయల్దేరి బిపిఎస్ సెంటర్, ఉదయగిరి బ్రిడ్జి వరకు మళ్లీ అక్కడి నుండి తిరిగి కోర్టు సెంటర్ మార్కెట్ మీదుగా మున్సిపల్ కార్యాలయానికి ప్రదర్శన చేరుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు పరిష్కరించలేదని, ఎన్నిసార్లు పరిష్కరించాలని కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుంది తప్ప కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికులకు న్యాయం



కావలిలో నిరసన చేపడుతున్న మున్సిపల్ కార్మికులు

జరిగేంత వరకు ఈ సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు తురక సీనయ్య, బిడ్డల మహేష్, ఒంగోలు రమేష్, జలదంకి సీనయ్య, కే బాబు, ఎన్ క్రాంతి కుమార్, మస్తాన్, మహిళా నాయకులు పి చిన్నమ్మ, రాజ్యలక్ష్మి, నారాయణమ్మ, సునీత, కే రాజేశ్వరి, గద్దె రాగమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సమాన పనికి సమాన వేతనం, కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ గత ఐదు రోజుల నుండి నిరవధిక సెమ్మె చేస్తున్నారు. శనివారం పట్టణంలో ఆర్‌టిసి డిపో నుండి, మున్సిపల్ బస్టాండ్ వరకు మున్సిపల్ కార్మికులు ధర్నా ర్యాలీ నిర్వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు మాట్లాడుతూ కార్మికుల కంటే ముందుగా ధర్నా ప్రారంభించిన అంగన్‌వాడీ కార్యకర్తలను నిరవధిక సమ్మెను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, మున్సిపల్ కార్మికులు సెమ్మెను పగడ్బంధీగా చేయాలని ఆయన సూచించారు. ఇకనైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్‌వాడీ కార్యకర్తల మొర, మున్సిపల్ కార్మికుల కష్టాలను గమనించి వారికి న్యాయమైన కోరికలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జివి శివప్రసాద్, అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, యూనియన్ నాయకులు నాగేంద్ర, రిజ్వాన్, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : నీచమైన సంస్కృతితో దళితులపై దాడి చేసిన టిడిపి నాయకుడుని వెంటనే అరెస్టు చేయాలని మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట వైసిపి నేతలతో ఆయన ఆందోళన చేపట్టారు. దళితులపై దాడి చేసిన టిడిపి నేతను వెంటనే అరెస్టు చేయాలని పై నాయకుడు నుండే నీచపు సంస్కృతి వస్తుందని అలానే కిందిస్థాయి నాయకులు కూడా వ్యవహరిస్తున్నార న్నారు. శుక్రవారం జరిగిన సంఘటనలో తన తనయుడు అభినవ రెడ్డి సిఎం



మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

క్యాంపస్‌లో ఉంటే ఉదయగిరి కార్యాలయంలో ఉన్నట్టు చిత్రీకరించి అబద్ధపు మాటలు చెప్పడం వారికే సాటి అని విమర్శించారు. వెంటనే దళితులపై దాడి చేసిన టిడిపి నాయకులను అరెస్టు చేయాలని సిఐ గిరిబాబును కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ ముత్తుజ ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, సుభహాన్, మండల కోఆప్షన్ సభ్యులు సుభాని, సర్పంచులు కల్లూరు వెంకటేశ్వరరెడ్డి, కృష్ణ, మాజీ సర్పంచ్ అక్కుల రెడ్డి, సుబ్బారెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, అశోక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగునీటి కోసం ధర్నా

ప్రజాశక్తి-సంగం : తమకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ శనివారం సంగం ఇరిగేషన్ కార్యాలయం వద్ద కావలి కాలువ పరిధిలోని లేబర్ కాలువ రైతులు సాగునీటి కోసం ధర్నా చేపట్టారు. వెంటనే స్పందించిన ఇరిగేషన్ డిఇ మధు, ఎఇ కృష్ణ వెంటనే కావలి కాలువ వద్దకు వచ్చి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందిస్తామని రైతులకు వారు సూచించారు.

మల్లేశ్వరరావుకు ఘన సత్కారం



ప్రజాశక్తి-కావలి : కావలికి చెందిన ప్రముఖ నాటక రచయిత, దర్శకులు, నటులు ఎ వి మల్లేశ్వరరావును శుక్రవారం గుంటూరులో జరిగిన నందినాటకోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. గత యాభై సంవత్సరాలుగా నాటక రంగానికి తన జీవితాన్ని అంకితం చేసి, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఎవి.మల్లేశ్వరరావు, కావలి ప్రాంతంలో నవజ్యోతి మల్లేన్నగా ప్రసిద్ధులు. నంది నాటకోత్సవాలలోమల్లేశ్వరరావు బాలల నాటక పోటీల తుది న్యాయ నిర్ణేతగా, ఎన్‌టిఆర్ డాక్టర్ వైఎస్ఆర్ రంగస్థల పురస్కారాల ఎంపిక కమిటీ సభ్యునిగా వ్యవహరించారు. ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని మురళీకృష్ణ సన్మానించారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



మాట్లాడుతున్న శాస్త్రవేత్త రాజన్

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో కౌలు రైతు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం ఆధ్యక్షతన ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాజన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు చంద్ర రాజగోపాల్, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, పి.శ్రీరాములు, కఠారి అజయ్‌కుమార్, టివివి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో సమ్మెల పర్వం

ప్రజాశకి-నెల్లూరు : తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు, టీచర్ల సమస్యలను పరిష్కరించాలని యుటిఎఫ్ నాయకులు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా సమ్మెల పర్వం కొనసాగిస్తు న్నారు. వలంటీర్లు సైతం తమకు ఉద్యోగ భద్రత, జీతాలు పెంచాలని ఉదయగిరిలో సమ్మె నోటీసు అందజేశారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గత 18రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ మేరకు వారు గిన్నెలు వాయిస్తూ, గడ్డి తింటూ, ఆకులు నములుతూ, తమ నిరసనలను వ్యక్తం చేశారు. శనివారం మంత్రి కాకాణి ఇంటి ముట్టడికి బయల్దేరిన వారికి సిఐటియు నాయకులు మద్దతుగా వెళ్లడంతో పోలీసులు వారిని అడ్డుకొని సిఐటియు నాయకులను అరెస్టు చేశారు. ఆ అక్రమ అరెస్టును అడ్డుకునే నేపథ్యంలో అంగన్‌వాడీలను ఈడ్చుకెళ్లారు. ఆ నేపథ్యంలో వారు గాయాలపాలయ్యారు. ఈ ఘటనను జిల్లాలోని ప్రజాసంఘాలు, వామపక్ష నాయకులు ఖండించారు. మున్సిపల్ కార్మికులు సైతం ఉరితాళ్లతో, అర్ధనగ్న ప్రదర్శనలతో తమ నిరసనలను చేపట్టారు. తమకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్య క్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు అట్టహాసంగా ప్రారంభించారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్య క్రమంలో ఎటువంటి ఇబ్బందులు, లోటుపాట్లు రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్, మంత్రి, ఎంఎల్‌ఎలు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కు 2022 ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా ఉందని, ఆ జిఒను రద్దు చేయాలని వామపక్షాల నాయకులు తమ నిరసన గళాన్ని వినిపించారు. ఉదయగిరిలో మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకటరామారావు ప్రజాదీవెనయాత్రను చేపడుతున్నారు. ఈ క్రమంలో ఉదయగిరిలో జరిగే అక్రమాలను కనుగొనే నేపథ్యంలో వైసిపి – టిడిపి నాయకుల మధ్య తోపులాటలు జరిగాయి. విషయాన్ని గమనించిన పోలీసులు అప్రమత్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పలువురు ప్రజాప్రతినిధులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలతో క్రిస్మను ఘనంగా నిర్వహిచుకొన్నారు.